# మలిజరః

"మీ కోసం మాధవరావు వచ్చాడండీ."

లలితమ్మ పూజ గదిలోకి తొంగి చూస్తూ అన్నది.

"కూర్చోమను. వస్తున్నాను." ధర్మారాయుడు పంచాక్షరికి ఉపక్రమించబోతూ అన్నాడు.

లలితమ్మ ముందు గదిలోకి వెళ్ళి, "అలా కూర్చో, బాబూ! పూజ అయిపోవచ్చింది. వస్తున్నారు" అంది ఆప్యాయంగా.

గోడల కున్న దేవుని పటాలు చూస్తూ నిలబడ్డ మాధవరావు ఉలిక్కిపడి, "దాని దేముంది లెండమ్మా. నేనేం కొత్తవాడిని కాదుగా?" అంటూనే కుర్చీలో కూర్చున్నాడు.

"అమ్మగారూ వాళ్ళూ కులాసా యేనా?" గుమ్మం వారగా నిలబడి అడిగింది.

"కులాసాయే నమ్మా!" వినయంగా చెప్పాడు.

"చదువు పూర్తయిందా?"

"అయిందమ్మా."

"ఏదన్నా ఉద్యోగంలో ప్రవేశిస్తావా లేక నాన్నగారిలా వ్యాపారం చేస్తావా?"

"ఉద్యోగానికి అప్లై చేశాను. వస్తే ఉద్యోగం చెయ్యాలనే ఉంది."

"ఏమిటో? నీ చిన్నతనం ఇంకా కళ్ళముందు కదులుతున్నట్టే ఉంది. మా ఇంటికి చదువుకోవటానికి సిల్కు లాల్చీ వేసుకుని, మెడలో పులిగోరు పతకంతో నౌకరుని వెంటబెట్టుకుని వస్తుండేవాడివి." ఆవిడ గతాన్ని చూస్తూ అంది.

తల దించుకుని మందహాసం చేశాడు మాధవరావు.

నిజమే, ధర్మారాయుడుగారే తనకి అక్షరాభ్యాసం చేసింది.

ఇట్లు తనతోబాటు ఆయన ఉద్యోగం కూడా ఎదుగుతూ వచ్చింది. ఆయన ప్రైవేట్‌గా ఎమ్. ఎ. పాసయి, తను కాలేజీలో అడుగు పెట్టేనాటికి తెలుగు లెక్చరర్‌గా తన క్లాసు తీసుకున్నారు.

అప్పటికే ఆయన అనేకమైన కావ్యాలను సులభ శైలిలో తెనిగించటం, కొన్ని పరిశోధక గ్రంథాలు వ్రాయటం జరిగింది.

విశ్వవిద్యాలయం ప్రత్యేకానుమతి మీద సారస్వత పరిశోధనతో అమూల్య



విషయాలు కనుగొని 'డాక్టరు' అనిపించుకున్నారు.

ఆయన విద్యాదాహం అంతటిది.

తను ఆయనకు శిష్యురాలని తలుచుకుంటేనే తనువు పులకరించిపోతుంది.

"కూర్చో, బాబూ! ఆయన వస్తారు. నేను లోపల పనులు చూసుకుంటాను."

"మంచిది. వెళ్ళిరండి."

లలితమ్మ వెళ్ళిపోయింది.

మాధవరావుని పాత జ్ఞాపకాలు వదలలేదు.

మాస్టారి దొడ్డిలో కామధేనువులాంటి తెల్లటి ఆవు ఉండేది.

తనకి బాగా గుర్తు.

స్కూల్ ఫైనల్ చదువుతున్నప్పుడు ముద్దులు మూటగట్టే పెయ్యదూడని ఈనింది.

అమ్మగారు జున్ను తినిపించిందికూడా.

అప్పుడే పద్మావతి ఎంత అల్లరి చేసేదని!

ఆ దూడకి 'పద్మ' అని తన పేరే పెట్టుకుంది. తను దూడమీద పెట్టే ఆ మాట, ఈ మాట అంటూ పద్మని ఏడిపిస్తూండేవాడు.

మాస్టారి మేనకోడలు పద్మ.

తల్లిదండ్రులు లేని పిల్ల. మాస్టారే చేరదీసి, పెంచి, చదువు సంధ్యలు చెప్పించారు.

"నాకు పిల్లలు లేక గానీ, ఉంటే దీని ముక్కుకి తాడు వేయించి అల్లరి తగ్గించేవాడిని" అంటూ ఉండేవారు ధర్మారాయుడుగారు తరచుగా.

ఆయనకు వంశోద్ధారకుడు మాట అటుంచి, పిల్లలే లేరు.

అన్నీ తనేగా పెరిగింది పద్మ.

అందుకే ఆమె స్వేచ్ఛకు ఆ ఇంట్లో ఆటంకం ఉండేది కాదు.

ఏసి వయసులో మొలభంగా పెనవేసుకు పోయే స్నేహాన్ని ఎవరూ నివారించలేరేమో?

మాస్టారి ఇంటికి చదువులో సందేహాలు తీర్చుకునేందుకు తరుచు వెళుతూండేవాడు. పద్మతో స్నేహం దృఢతరమయిందీ అప్పుడే.

చిన్నతనంనుండీ తనతో నీడలా అంటిపెట్టుకుని తిరిగిన పద్మ పెద్దదయినా, ఏనాడూ దూరం కావటానికి ప్రయత్నించలేదు.

కానీ, ఓ రకమయిన అయిష్టం, పైకి చెప్పలేని అభ్యంతరం తరుచుగా లలితమ్మ గారి కళ్ళలో కనిపిస్తూ, పరోక్షంగా తనని హెచ్చరిస్తున్నట్లు ఉండేది.

"పద్మా! మనం పెద్దవాళ్ళమైనాం. ఇలా చనువుగా తిరిగితే బాగుండదేమో?" అన్నా డొక రోజున.

"బాగా ఉండకపోవటం అంటే ఏమిటి?!" కళ్ళు చక్రాల్లా తిప్పుతూ కొంటెగా ప్రశ్నించింది.

## కాటూరు శ్రీమూర్తి భానుమూర్తి

అలాంటిది పద్మ.

అన్నాడేకానీ, తనుమాత్రం కావాలని స్నేహాన్ని ఎలా తెంచుకోగలడు?

తను డిగ్రీ తెచ్చుకొన్నాడు.

పద్మ పి. యు. సి. తో చదువు చాలించింది.

వాళ్ళింటికి వెళ్ళటం, కబుర్లు — మామూలే:

యూనివర్సిటీకి వెళుతూ ఉత్తరాలు వ్రాయమని చెప్పి వెళ్ళాడు.

వెళ్ళగానే ఉత్తరం వ్రాస్తా నన్ని మాట ఇచ్చాడు.

సమాధానం వచ్చింది.

సంవత్సరంపాటు ఉత్తరాలు వస్తూనే ఉన్నాయి.

పసితనం దాటి, బుద్ధులతోపాటు ఎదిగిన మనుష్యుల మధ్య నడిచిన ఉత్తరాలవి.

పద్మ తన మనసుకి ముసుగు వేసింది లేదు.

తను దూరపు కొండల మీద ఏం ఐడింది లేదు.

హఠాత్తుగా ఉత్తరాలు ఆగిపోయినాయి.

అది తనకు పైపలియరు.

ఆమె నుండి వచ్చిన చివరి ఉత్తరంలో వ్రాసిన వాక్యాలివి:

"బావా!

మనిషి వయస్సు వచ్చి ఎదుగుతాడు మనస్సు విజ్ఞానం జీర్ణించుకునికానీ ఎదగలేరు. బాగా చదువు. కొండలు ఎక్కటంకాదు, ఎవరెస్టు ఎక్కటంలోనే గొప్ప ఉంది!

నిన్ను గొప్ప వ్యక్తిగా చూడాలనుకునే

పప్పూ —ఎంతో శ్రద్ధతో తయారుచేయబడిన ఫీడర్

పప్పూని అమోఘంగా సమర్ధనీ ఫీడర్‌గా తయారు చేసిన ప్రత్యేక లక్షణాలు ఇదుగో:

* బాటిల్ అధిక ఉష్ణోగ్రతలో, పటిష్టం చేయబడ్డ గాజుతో చేయబడినది. శుభ్రమైనది.

* మన్నికగల మూత, ఏమాత్రం కారదు, వేడి నీటిలో దురగపెట్టినా పగలని రక్షణ ఉంది, సౌకర్యమైనది.




* ప్రత్యేకంగా రూపొందించిన నిపల్ వలన పాలు పట్టటం తేలిక, అంతేగాక పాప కడుపులోకి తక్కువ గాలి వెడుతుంది. వేడి నీటితో మాటిమాటికి కడిగి శుభ్రం చేయవచ్చును. శుభ్రతగలది.

* అనమానమైన 'నిపల్ కవర్', (ప్రతి బాటిల్‌తో ఉచితం), నిపల్ పైన దుమ్ము పడకుండా, అంటు వ్యాధిని వ్యాపింపజేసే క్రిములను అరికడుతుంది. రక్షణ యిస్తుంది.

శిశు సంరక్షణ విషయంలో తల్లులు నమ్మేది

పప్పూ రెండు సైజుల్లో వస్తుంది: స్టాండర్డ్ మరియు మినీ. బాటిల్ పైనా, నిపల్ పైనా యీ పేరు కోసం చూడండి.

పప్పూ

ఫీడర్లు మరియు నిపల్స్

U.P.P.2.TL

మొదటి వ్యక్తి నీ పద్మ అని ఎప్పుడూ మరిచిపోవద్దు.''

అదే తనని లక్ష్యానికి కట్టి ఉంచేది.

ఉత్తరాలు ఆగిపోయిన కారణం అర్థం కాక రెండు మూడు ఉత్తరాలు వ్రాశాడు.

సమాధానం లేదు.

ఏమై ఉంటుంది?

సుస్తీచేసిందా? ఊళ్ళో లేదా?

మాస్టారికి ఉత్తరం వ్రాయదలిచాడు.

తన చదువు గురించి వ్రాశాడు.

ఆయన యోగక్షేమాలు అడిగాడు.

కలం ముందుకు, వెనక్కి గింజు కుంది.

పద్మ గురించి ఎలా అడగాలి?!

చివరికి వ్రాశాడు — ''పద్మని అడిగినట్లు చెప్పండి'' అని.

ధర్మారాయుడుగారు వారం పోయాక సమాధానం వ్రాశారు.

అందులో ఆశీస్సులు, హితోక్తులు.

మొదటినుండి చివరిదాకా పద్మ పేరు కోసం వేయి కన్నులుగా వెతుక్కుని, నిరుత్సాహపడ్డాడు.

తనకి తనే సమాధానం చెప్పుకుని, చదువుమీద మనస్సు లగ్నం చేశాడు.

పరీక్షలు ముగిశాక కాశ్మీరు ట్రిప్ వెళ్ళాడు మిత్రులతో.

అలా దేశమంతా తిరిగి వచ్చాడు.

సుందర ప్రకృతిలో ప్రశాంతంగా కూర్చుంటే, మొదట పద్మే గుర్తు వచ్చేది.

మనస్సు శూన్యమైనట్లుండేది.

''ఆలస్యమైంది కదూ, మాధవా?''

నవ్వుతూ లేచి నిలబడి చేతులు జోడించాడు మాధవరావు.

మందహాసంతో స్వీకరించి, ''కూర్చో, కూర్చో'' అని తమూ కూర్చున్నారు రాయుడుగారు.

''ఏమిటి విశేషాలు? ఫస్టు క్లాసు తెచ్చుకున్నావట కదూ? మీ నాన్నగారి ద్వారా విని చాలా ఆనందించాను.''

''అంతా మీ ఆశీర్వాదం, మాస్టారూ!'' వినయంగా అన్నాడు.

''మంచివాడవోయ్ నువ్వు. మాస్టారిని గుర్తుంచుకుని మరీ వచ్చావు. నాకు చాలా సంతోషంగా ఉంది.'' నిండుగా నవ్వుతూ అన్నారు రాయుడుగారు.

మౌనంగా నవ్వి ఊరుకున్నాడు మాధవరావు.

''ఈ అమ్మాయి, నీ కేమైనా పెళ్ళి చేస్తారటగా? పిల్ల డాక్టరు చదివిందట?'' మందహాసంతో అడిగారు.

మాధవరావు భ్రుకుటి ముడిపడింది.

''అలాగని నాన్నగారు చెప్పారా?'' ఆ విషయం తెలియడం ఇప్పుడే అతనికి!



ఏకాగ్రత

ఫోటో—ఎస్. విశ్వనాథ్ (బెంగుళూరు)

''నీ గురించి ఆయన తరుచుగా చెబుతూనే ఉంటారు. నిన్నొక పెద్ద వ్యక్తిని చెయ్యాలని ఆయన పడే తాపత్రయం నా కెంతో ముచ్చటగా ఉంటుంది. భగవంతుడు నాకు అలాంటి అదృష్టం లేకుండా చేశాడు.'' ఆయన గొంతులో రవ్వంత బాధ కదిలింది.

''బాధపడకండి, మాస్టారూ! జన్మ నివ్వకపోతేనేం? నన్ను మీ అబ్బాయిగానే చూసుకున్నారుగా? నాలోనే మీరు అన్నీ చూసుకోండి.'' నవ్వుతూనే అన్నా, ఆ మాటలు రాయుడిగారిని పట్టి కుదిపేశాయి.

ఆయన నోటి వెంట ఒక్క క్షణం పలుకు జారలేదు.

''దేవుడు నిన్ను ఇలాగే మంచివాడుగా కలకాలం కాపాడాలి'' అన్నారు ఎవరకు, గొణిగినట్లు మెల్లగా.

''మాస్టారూ ...'' మాధవరావు గుండె స్పందన పెరుగుతూంది.

ఏదో అడగాలి.

సంకోచం గొంతు నొక్కేస్తూంది.

''ఏమిటి బాబూ?'' విచిత్రంగానుండి తేరుకుంటూ అడిగారు.

చివరికి ధైర్యం చేశాడు.

''మన పద్మ ...''

''వెళ్ళిపోయింది, బాబూ!'' ఈ మాట అంటూనే బాధగా లోపలికి దూసుకు వెళ్ళిపోయారు రాయుడుగారు.

మాధవరావు శిలలా బిగుసుకుపోయాడు.

ఇదా?!

ఇందుకా పద్మ కలం ఆగిపోయింది?

తన కీ విషయం ముందుగా ఎందుకు వ్రాయలేదు మాస్టారు?

అవును. ఎలా వ్రాస్తారు?

తను మనస్సులో కాపురం ఉన్న భావాలను ఏ ఒక్కనాడైనా ఆయన ముందు వెళ్ళబోసుకుని ఉంటేగా?

చదువు పూర్తికావా లనుకున్నాడు.

తను తనుగా, తన కాళ్ళమీద నిలబడగల వ్యక్తిగా వచ్చి పద్మకోసం అడగా లనుకున్నాడు.

తండ్రి కాదన్నా, మాస్టారు భయపడినా పద్మని శాశ్వతంగా తన దానిని చేసుకోవాలనే నిర్ణయం బలపరుచుకున్నాడు.

ఇప్పుడు తను ఎక్కాలనుకున్న రైలు తను రాకుండానే వెళ్ళిపోయింది!

తను చూడాలనుకున్న ప్రపంచం చీకటిలోకి క్రుంగిపోయింది.

గుమ్మం దగ్గర అలికిడయింది.

లలితమ్మగారు—''కాఫీ తెచ్చాను— తీసుకో, బాబూ!'' అంది.

ఒంటంతాన లేచాడు.

''వద్దమ్మా ... తాగాలని లేదు. మాస్టారితో చెప్పండి, వెళ్ళానని.'' గబుపుగా బయటకు నడిచాడు.

లలితమ్మగారు అతను అదృశ్యమయే వరకు చూసి, నిట్టూర్పుతో వెను దిరిగింది.

''ఎందు కలా చెప్పారు?'' అంది భర్త కేసి జాలిగా చూసి.

''తప్పదు — నిజాన్ని అతను భరించలేడు! అతని జీవితం ఉజ్జ్వలం కావాలి అతను వృథా పాశాలతో, నిరాశలతో క్రుంగిపోకూడదు.''

లోపలి గదిలోనుండి నీరసంగా — ''మావయ్యా!'' అని వినిపించింది.

లేచి వెళ్ళారు రాయుడుగారు.

''వెళ్ళిపోయాడా మధు?''

''వెళ్ళాడు.''

''నా గురించి అడిగాడు కదూ?''

''అవును.'' ఆయన దుఃఖాన్ని బలవంతంగా నిగ్రహించుకుంటున్నాడు.

''నేను చెప్పమన్నట్లే చెప్పావు కదూ?''

''అలాగే చెప్పాను, తల్లీ! అలాగే చెప్పాను.'' ఆయన గొంతు వణికింది.

''నేను మంచి పని చేశాను కదూ, మావయ్యా? పక్షవాతంతో కాలు, చెయ్యి పడిపోయిన నన్ను అతను ఎలా చూడగలడు, పాపం! మనసు నెలా సమాధాన పరుచుకోగలడు?''

''అవును, తల్లీ, అవును. నువ్వు చెయ్యగలిగిన పని అందరూ చెయ్యలేరు.'' ఆయన కళ్ళు చెమర్చాయి.

''నీకు అపత్య దోషం అంటదులే, మావయ్యా! మన అవుదూడ పేరు కూడా పద్మేగా? పాపం, అది రోగం వచ్చి పోయిందిగా?''

ఆయన నివ్వెరబోయి నిలబడ్డారు! ✱